ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.19.09.2025 సమయం.1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టే పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల భద్రత, మద్దతు కల్పిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.
2. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు న్యూ జెర్సీ గవర్నర్ ఫిల్మ్ మర్ఫీ తో విద్యా, హరిత ఇంధనం, మొదలైన అంశాలపై చర్చించారు.
3. ప్రసార భారతి ఛైర్మన్ Navneet Kumar Sehgal ఈరోజు ఆకాశవాణి పనితీరును సమీక్షించి, ప్రజలకు సకాలంలో వార్తలు అందించాలని సూచించారు.
4. రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా ఈ వేళ, రేపు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

CM PAFI:

రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టే పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల భద్రత, మద్దతు కల్పిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా పనిచేసే వారు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావాలని ఆయన సూచించారు. ఢిల్లీలో పబ్లిక్ ఎఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా 12వ వార్షిక సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. మూసి పునరుద్ధరణ ప్రాజెక్టుకు, సరస్సుల పునరుద్ధరణకు చర్యలు తీసుకుని వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని రేవంత్ రెడ్డి తెలియచేశారు. ప్రభుత్వం డిసెంబర్ 9వ తేదీన రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం దార్శనిక పత్రం విడుదల చేస్తుందని కూడా ఆయన చెప్పారు.

CM NEW JERSEY:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు న్యూ జెర్సీ గవర్నర్ ఫిల్ మర్ఫీ తో సమావేశమయ్యారు. ఇద్దరు నాయకులు విద్యా, హరిత ఇంధనం చలనచిత్రాలు మౌలిక సదుపాయాలు, మూసి నది మొదలైన వాటి గురించి చర్చించారని అధికార ప్రకటనలో తెలియజేశారు. 2047 నాటికి తెలంగాణ దార్శనికత గురించి వివరించిన ముఖ్యమంత్రి అందుకు సంబంధించి తీసుకుంటున్న చర్యల గురించి చెప్పారు.

DEPUTY CM:

మౌలిక సదుపాయాల విభాగంలో పనులను వారం రోజుల్లో హేతుబద్ధీకరించాలని క్యాబినెట్ ఉప కమిటీ నిర్ణయించింది. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన ఉప కమిటీ ఈరోజు హైదరాబాద్లో సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. అధికారులు 1:3 ప్రాజెక్టు ప్రతిపాదనలు ముందుకు తీసుకురావాలని, ఏడాది వారీగా ఈ ప్రతిపాదనలను విభజించాలని ఆయన అధికారులకు సూచించారు.

MINORITIES SCHEME:

అల్ప సంఖ్యాక వర్గాల కోసం రెండు కొత్త సంక్షేమ పథకాలను సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ ఈరోజు ప్రారంభించారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన, రేవంత్ అన్నా కా సహారా అనే ఈ రెండు పథకాలను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ మంత్రి మైనారిటీల్లో పేదలకు ఆర్థిక భద్రత కల్పించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఈ పథకాలు తోడ్పడతాయని చెప్పారు. అర్హులైన వారు వచ్చే నెల ఆరవ తేదీ కల్లా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

TRADE EXPO:

ట్రేడ్ ఎక్స్ పోల వల్ల నూతన సాంకేతిక పరిజ్ఞానాలు, ఆధునిక ఉపకరణాలు అందరికీ అందుబాటులోకి వస్తాయి అని రాష్ట్ర గనుల మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. హైదరాబాదులో ఫోటో ట్రేడ్ ప్రదర్శన ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఆయన ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్ల వెంట ఉంటుందని హామీ ఇచ్చారు. తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఈ ఎక్స్పో ఏర్పాటు చేసింది.

GST:

వ్యవసాయ పరికరాలపై తగ్గించిన జిఎస్టి రేట్ల ఫలం నేరుగా రైతులకు అందాలని కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు చెప్పారు. ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పరికరాలకు, యంత్రాలకు సంబంధించి తగ్గించిన జిఎస్టి రేట్ల గురించి న్యూఢిల్లీలో వ్యవసాయ పరికారాల తయారీదారుల ప్రతినిధులతో మాట్లాడుతూ శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ విషయం చెప్పారు.

SOUNDNBITE NALGONDA:

జిఎస్టి 2.0 వల్ల వాహన రంగానికి ప్రయోజనం కలుగుతుందని నల్గొండ పట్టణానికి చెందిన ప్రకాష్ రెడ్డి అనే కార్ మెకానిక్ అభిప్రాయపడుతున్నారు. వాహనాల యజమానులతో పాటు ఆటో గ్యారేజ్ పై ఆధారపడే వారికి వాహనాల విడిభాగాల పై జిఎస్టి తగ్గుతల వల్ల ప్రయోజనం కలుగుతుందని ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ అన్నారు.

**BREAK**

AKASHVANI PB CHAIRMAN:

ప్రసార భారతి చైర్మన్ నవనీత్ కుమార్ సెహగల్ ఈరోజు హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రంలో ప్రసార కార్యక్రమాలను సమీక్షించారు. హైదరాబాదులో రెండు రోజులు పాటు పర్యటిస్తున్న చైర్మన్ స్టూడియోలను కూడా సందర్శించారు. ప్రాంతీయ వార్త విభాగాన్ని సందర్శించిన సందర్భంగా ప్రసార భారతి చైర్మన్ విశ్వసనీయమైన వర్గాల నుంచి వీలైనంత త్వరగా నిరంతరాయంగా సమాచారాన్ని సేకరించి ఎటువంటి జాప్యం లేకుండా ప్రజలకు అందజేయాలని సూచించారు. హైదరాబాద్ కేంద్రం వివిధ చానళ్ళలో ప్రసారం చేస్తున్న కార్యక్రమాలను సమీక్షించి ఆయన మెరుగుదలకు సూచనలు చేశారు. హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రాన్ని చైర్మన్ రేపు సందర్శిస్తారు.

BRS:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక  రాష్ట్ర భవిష్యత్తును నిర్ధారిస్తుందని బీ ఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఈరోజు అన్నారు. హైదరాబాదులో పార్టీ బూత్ స్థాయి సమావేశంలో మాట్లాడుతూ ఆయన రాష్ట్ర మంత్రివర్గంలో తొలిసారిగా అల్పసంఖ్యాక వర్గాలకు చోటు లేకుండా చేశారని ఆరోపించారు.

BJP HEALTH CAMP:

ప్రధానమంత్రి నరేంద్ర మోది జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా పర్వ్ ప్రచార కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర విభాగం ఈరోజు హైదరాబాద్లో క్యాన్సర్ అవగాహన స్క్రీనింగ్ శిబిరం నిర్వహించింది. ఉప్పల్లోని సంజన కాంప్లెక్స్ లో ఈ శిబిరం జరిగింది. బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

POSHAN:

కరీంనగర్ జిల్లాలో అంగన్ వాడీ టీచర్లకు పోషణ్ మాహ్ సందర్భంగా శిక్షణా తరగతులను నిర్వహించారు. జిల్లాలోని హుజూరాబాద్ పరిధిలో జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో పోషణ్ భీ – పడాయి భీ అవగాహన కార్యక్రమాలకు 250 పైగా అంగన్ వాడీ కార్యకర్తలు, సూపర్ వైజర్లు హాజరయ్యారు. శాస్త్రవేత్త ప్రశాంతి పోషకాహారంపై అవగాహన కల్పించారు. ప్రాజెక్టు ఆఫీసరు సుగుణ జిల్లాలో పోషణ మాసం సందర్భంగా చేపడుతున్న కార్యాచరణను ఇలా వివరించారు.

(సౌండ్ బైట్ - సుగుణ)

కొమురం భీం అసిఫాబాద్ జిల్లాలో పోషణ మాసం కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారి భాస్కర్ తెలియజేశారు. జిల్లాలో 970 పైగా అంగన్ వాడీ కేంద్రాల్లో వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు భాస్కర్ చెప్పారు

(సౌండ్ బైట్ - భాస్కర్)

పిటిసి కరీంనగర్, అసిఫాబాద్

WEATHER:

రాష్ట్రంలో నిజామాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, నాగర్ కర్నూల్ తో సహా అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలియజేసింది. హైదరాబాద్ తో సహా అనేక జిల్లాల్లో ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని కూడా వాతావరణ శాఖ అధికారులు చెప్పారు.

**SARAS:**

సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టి సర్ప్ జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ తో సంయుక్తంగా హైదరాబాదులో సరస్ మేళా 2025 నిర్వహిస్తుంది. మాదాపూర్ లో ఇందిరా మహిళా శక్తి బజారులో ఏర్పాటు చేసిన 150 స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈనెల 29వ తేదీ వరకు కొనసాగే ఈ ప్రదర్శనకు ప్రవేశం ఉచితం.

**AKASHVANI- PB CHAIRMAN**: Prasar Bharati Chairman Navneet Kumar Sehgal today reviewed the broadcasting activities of Akashvani Hyderabad. The Chairman who is on a two-day visit to Hyderabad, inspected the studios. During his visit to the regional news unit, he stressed the need to continuously access the information as quickly as possible from the confirmed sources to transmit news to public without any delay. He reviewed programmes that are being broadcast by Akashvani, Hyderabad on its different channels and made suggestions to improve the output. The chairman will be visiting Doordarshan Hyderabad Kendra tomorrow. MSL 8

**WEATHER:** Heavy rain very likely to occur at isolated places in several districts including Nizamabad, Sangareddy, Kamareddy, Nagarkurnool in the State. MET officials informed that thunderstorm accompanied with Lightning and Gusty winds(30-40 KMPH) Very likely to occur at isolated places in several other districts including Hyderabad today and tomorrow. PN 5

**CM NEW JERSEY:** Chief Minister A Revanth Reddy today held meeting with New Jersey Governor Phil Murphy. An official release stated that both the leaders discussed various issues of mutual concern including education, Green energy, Films, Infrastructutre and Musi Riverfront.

Chief Minister stressed on Telangana vision at 2047 on this occasion and explained the measures taken in this direction. He also explained the importance of IT and pharma industries. DESK 6

**CM PAFI:** Chief Minister Revanth Reddy assured the industries that the government will provide security and support in all possible ways. He called upon them to act like Telangana Brand ambassadors by bring investments to the state. He was addressing the 12th Annual meeting of Public Affairs Forum of India in Delhi, The Chief Minister said the government is according for top priority for Musi rejuvenation project and restoration of lakes to create water grid. He also said the government will release vision document on December 9th with focus on all round development of the State. He also explained about Young India Skill University on the occasion . MSL 9

**Deputy CM:** Cabinet Sub Committee on infrastructure and Captial works today decided to rationalise on the works departments wise within one week. A meeting chaired by Deputy Chief Minister Mallu Bhatti Vikramarka in Hyderabad, decided to this extent and asked the officials to bring forth 1 : 3 project proposals and divided them into year wise proposals. The committee also decided to speed up tender process for HAM road works under Panchayati Raj ministry. PN

**MINORTIES SCHEMES:**Welfare Minister Adluri Laxman Kumar today launched two welfare scheme for Minorities, Indiramma Minority mahila Yojana, and Revanth Anna Ka Sahara. Speaking on the occasion the minister said, these two programmes will provide financial security to the poor and improve living standards of Minorities. He further said Indiramma yojana will help single women like Widows, Divorcees to have their self employment. He said mopids will be provided to certain sections of minorities. The eligible can apply online by 6th of next month. PN

**TRADE EXPO:** State Mines minister Vivek Venkata Swamy today said the trade expos will bring new technologies and modern tools available to all. Speaking after inaugurating Photo Trade Expo in Hyderabad, he assured photographers and Videographers that the government will stand by them. The expo was organised by Telangana Photo Videographers Welfare association. DESK 5

**BRS:** BRS Working President K Taraka Rama Rao today said Jubilee Hills By election will decide State future. Speaking at a party Booth level meeting in Hyderabad, he observed the state cabinet for the first time has no place for minorities. PN